GHMC hmda TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 15-11-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

బాల కార్మికత్వం, బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

మందమర్రి నవంబర్ 14 (క్రైమ్ మిర్రర్): బాల కార్మికత్వం, బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి కిషన్ అన్నారు. శనివారం మందమర్రి మండలం పొన్నారం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో సర్పంచ్ పెంచాల మధు ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి, నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా డీపీవో మాట్లాడుతూ బాలల హక్కులు, బాల కార్మిక నిరోధక చట్టం, బాల్య వివాహాల నిర్మూలన, బాల నేరస్థుల చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలికల విద్యను ప్రోత్సహించాలని, బాలికల అక్రమ రవాణాను అరికట్టాలని సూచించారు. బాలికల రక్షణ కోసం ప్రభుత్వం బేటీ బచావో వంటి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. బాలలకు ఏవైనా సమస్యలు ఎదురైతే 1098 హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అమృత, పంచాయతీ కార్యదర్శి హరీష్, వార్డు సభ్యులు సంకె శ్రీనివాస్, సూరిమిళ్ల పద్మ, వంశీ, ఉపాధ్యాయురాలు గోగు సుమలత, ఫీల్డ్ అసిస్టెంట్ ఈద లింగయ్య, అంగన్‌వాడీ టీచర్లు రజిత, తిరుమల, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



మోదేడులో పోలీసుల మెరుపు దాడులు..!!

- ం తెల్లవారుజామున కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్
- ం ఇంటింటా తనిఖీలు, 5 లీటర్ల గుడుంబా స్వాధీనం
- ం నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై జరిమానాలు





ఎలికేశ్వరం-1 క్వారీలో వసూళ్ల వేట..!!

- ం లోడింగ్ చార్జీల ముసుగులో అక్రమ దందా?
- ం పీఓ పాత్రపై అనుమానాలు, తెరవెనుక సహకారం ఎవరిది
- ం మైనింగ్ శాఖ మౌనం వీడేదెప్పుడు?
- ం ప్రభుత్వ ఖజానాకు గండి పడుతున్నా మైనింగ్ శాఖ ఎందుకు మౌనం?

2

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని ఎలికేశ్వరం-1 క్వారీ అక్రమ వసూళ్ల ఆరోపణలతో మరోసారి చర్చలోకి వచ్చింది. క్వారీలో లోడింగ్ చార్జీల పేరుతో నిబంధనలకు విరుద్ధంగా భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. క్వారీకి వచ్చే వాహనదారుల నుంచి అదనపు మొత్తాలు వసూలు చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నా ఈ వ్యవహారాన్ని అడ్డుకునే బాధ్యత కలిగిన అధికారులు ఎక్కడున్నారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

ఎలికేశ్వరం-1 క్వారీలో వసూళ్ల వేట..!!

క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి: క్వారీలో వసూలు చేస్తున్న లోడింగ్ చార్జీలు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే ఉన్నాయా? నిర్ణీత రుసుములకు మించి వసూళ్లు జరుగుతున్నాయా? వసూలు చేస్తున్న ప్రతి రూపాయికి అధికారిక రసీదులు జారీ చేస్తున్నారా? అన్న అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. ఒకవేళ నిబంధనలకు విరుద్ధంగా వసూళ్లు జరుగుతుంటే ఆ డబ్బులు ఎవరి ఖాతాలోకి వెళు న్నాయి? వాటికి అధికారిక లెక్కలు ఉన్నాయా? అన్నది కీలకంగా మారింది.

పీఓ పాత్రపై అనుమానాలెందుకు?

ఈ వసూళ్ల వ్యవహారంలో పీఓ పాత్రపైనా స్థానికంగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. క్వారీలో ఏం జరుగుతోంది? ఎవరు ఎంత వసూలు చేస్తున్నారు? అనే విషయాలు సంబంధిత అధికారులకు తెలియకుండా జరుగుతున్నాయా? తెలిసి కూడా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. అక్రమ వసూళ్లకు సహకారం అందుతోందన్న ఆరోపణల్లో వాస్తవాలేమిటో ఉన్నతాధికారుల విచారణలో తేలాల్సి ఉంది.

ప్రభుత్వ ఆదాయానికి గండి.. బాధ్యత ఎవరిది?

ప్రభుత్వ నిబంధనల ప్రకారం రావాల్సిన ఆదాయానికి విరుద్ధంగా ప్రైవేటు వసూళ్లు జరుగుతున్నట్లయితే అది కేవలం వాహనదారులపై అదనపు భారం మాత్రమే కాదు.. ప్రభుత్వ ఆదాయానికి కూడా నష్టం కలిగించే వ్యవహారమే. క్వారీలో వసూలవుతున్న మొత్తాలపై పారదర్శకత ఎందుకు లేదు? అధికారిక లెక్కలు ఏమిటి? అదనపు వసూళ్లపై ఇప్పటివరకు తనిఖీలు జరిగాయా? అన్న అంశాలకు సమాధానాలు రావాల్సి ఉంది.

మైనింగ్ శాఖ మౌనం వీడేదెప్పుడు?

ఎలికేశ్వరం–1 క్వారీలో జరుగుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వసూళ్ల వ్యవహారంపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలి. క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, లోడింగ్ చార్జీల వసూళ్ల రికార్డులు, రసీదులు, అధికారిక అనుమతులను పరిశీలించాలి. ఆరోపణల్లో వాస్తవాలు ఉన్నట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. క్వారీ ప్రభుత్వ ఆదాయం కోసం నడుస్తుందా? లేక కొందరి జేబులు నింపడానికా? అన్న ప్రశ్నకు మైనింగ్ శాఖ సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

నిఘా వ్యవస్థ నిద్రిస్తే.. 'క్రైమ్ మిర్రర్' కాపు కాస్తుంది!

చండూరులో ఘనంగా కొనసాగుతున్న అయ్యప్ప విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం

అయ్యప్ప మాల ధరించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

అంగరంగ వైభవంగా ప్రతిష్ఠా విగ్రహాల ఊరేగింపు

మధ్యాహ్నం వేళలో అన్న ప్రసాద వితరణ



**చండూరు, క్రైమ్ మిర్రర్ఃఃః



విద్యార్థినులకు ప్రోత్సాహకాలు అందజేత

బాలికల ఉన్నత పాఠశాలలో ప్రతిపగల విద్యార్థినులకు ప్రోత్సాహకాలు అందజేత.

క్రైమ్ మిర్రర్,సశీస్థాన్ నారాయణపురం:- యాదాద్రి భువనగిరి జిల్లా సశీస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు)లో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం విద్యార్థులకు పలు క్రీడా పోటీలు నిర్వహించారు. పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించి వారి ప్రతిభను వెలికితీశారు. అదేవిధంగా గత ఏడాది ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు మంచి మార్కులు సాధించిన విద్యార్థినిలకు క్రీస్తు శేషులు రమాశంకర్ –స్మృతి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమార్తె సంధ్యారాణి విద్యార్థినులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు నగదు పురస్కారాలు అందజేశారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, ఆత్మవిశ్వాసం పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

చోరీ కేసును ఛేదించిన పోలీసులు

రూ.5000 రికవరీ... నిందితుడి రిమాండ్

సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుడిని గుర్తించిన నేరేడుచర్ల పోలీసులు

మీడియాకు వివరాలు వెల్లడించిన సీఐ చరమంద రాజు

క్రైమ్ మిర్రర్, నేరేడుచర్ల: నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో శుక్రవారం బొలెరో వాహనంలో నగదు చోరీ కేసును నేరేడుచర్ల పోలీసులు ఛేదించారు. హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్ నందు శనివారం సీఐ చరమంద రాజు కేసు వివరాలను మీడియాకు వెల్లడించారు.శుక్రవారం సాయంత్రం 6:00 గంటలకు జానపాడు రోడ్డు నందు గల గాంధీ చికెన్ సెంటర్ ఎదురుగా చికెన్ సెంటర్ కు సంబంధించిన బొలెరో వాహనం నందు ?7,000/- కలిగిన బ్యాగును పెట్టి డ్రైవరు, అతని సిబ్బంది కోళ్లను దింపుతుండగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తన వాహనం నందు డబ్బు దొంగలించారని పిర్యాదుదారుడు ధరావత్ సైదా తండ్రి నామ నేరేడుచర్ల పట్టణం అదే రోజు రాత్రి పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ లో భాగంగా నేరేడుచర్ల ఎస్ఐ గోపాల్ రెడ్డి ఒక బృందంగా ఏర్పడి సాంకేతిక పరిజ్ఞానంతో వెతకగా అతను చింతలచెరువు తిరుమయ్య తండ్రి పిచ్చయ్య వయసు 46 సంవత్సరాలు నివాసం గూడూరు గ్రామం మిర్యాలగూడ మండలం అనే వ్యక్తి అట్టి కోళ్ళ వాహనం క్యాబిను నందు ఉన్న డబ్బుల బ్యాగును గుర్తించి దొంగతనం చేసినాడు అని గుర్తించడం జరిగినదని శనివారం ఉదయం అతని గ్రామంలో పట్టుబడి చేసి అతని వద్ద నుండి దొంగిలించిన సొమ్ములో 5000/- రూపాయలు రికవరీ చేసి, రిమాండ్ నిమిత్తం నేరస్తుడిని కోర్టు నందు హాజరు పరచామన్నారు. ఒక్కరోజులోనే చోరీ కేసును ఛేదించిన ఎస్ఐ గోపాల్ రెడ్డి,సిబ్బందిని సీఐ అభినందించారు.



మోదేడులో పోలీసుల మెరుపు దాడులు..!!

- తెల్లవారుజామున కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

- ఇంటింటా తనిఖీలు, 5 లీటర్ల గుడుంబా స్వాధీనం

- నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై జరిమానాలు

క్రైమ్ మిర్రర్, పలిమెల ప్రతినిధి: పలిమెల మండలంలోని మోదేడు గ్రామంలో పోలీసులు తెల్లవారుజామున మెరుపు తనిఖీలు నిర్వహించారు. గ్రామంలో అక్రమ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు అసాంఘిక శక్తుల కదలికలను నియంత్రించే లక్ష్యంతో శనివారం ఉదయం 5:30 నుంచి 7:30 గంటల వరకు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. సీఐ ఎన్. వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో పలిమెల ఎస్ఐ టి. సాయి శశాంక్ ఆధ్వర్యంలో సివిల్ పోలీసులతో పాటు టీజీఎస్పీ సిబ్బంది ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. తెల్లవారుజామునే గ్రామానికి చేరుకున్న పోలీసు బృందాలు వివిధ ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టడంతో పాటు ఇళ్లల్లో సోదాలు నిర్వహించాయి.

గుడుంబాపై ఉక్కుపాదం!

తనిఖీల్లో భాగంగా అక్రమంగా నిల్వ ఉంచిన ఐదు లీటర్ల గుడుంబాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గుడుంబా నిల్వ చేసిన వ్యక్తులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టారు. గ్రామంలో గుడుంబా తయారీ, విక్రయాలను అరికట్టడంతో పాటు యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా అవగాహన కల్పించడంపై పోలీసులు దృష్టి



సారించారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు!

మరోవైపు గ్రామంలో వాహన తనిఖీలు నిర్వహించిన పోలీసులు నంబర్ ప్లేట్లు లేని వాహనాలు, సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలపై నిబంధనల మేరకు జరిమానాలు విధించారు. గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు, అక్రమ కార్యకలాపాల నియంత్రణకు ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు. అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని గ్రామస్తులకు సూచించారు.

రామారం పాఠశాలలో బాలల సందడి.. ఒక్కరోజు పాలనతో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలకు ప్రోత్సాహం!

బాలల దినోత్సవం, బాలసభ, స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహణ

క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:- భావి భారత పౌరులైన విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన పాలనపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా రామారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం బాలల దినోత్సవం, బాలసభ, స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ వేడుకలు విద్యార్థుల సందడి, ఉత్సాహం మధ్య కొనసాగాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు పాలనా వ్యవస్థపై ప్రత్యక్ష అవగాహన కల్పించేందుకు ఒక్కరోజు స్వపరిపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో విద్యార్థులు వివిధ బాధ్యతలను చేపట్టి తమ ప్రతిభను చాటుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా యు. యశీధర్, మండల విద్యాధికారిగా ఎ. హర్షిత్ రెడ్డి, సర్పంచ్‌గా ఎం. ప్రతిక్రియ రెడ్డి, ఎమ్మెల్యేగా ఆర్. శివమణి వ్యవహరించారు. ఒక్కరోజు ఉపాధ్యాయులుగా కూడా విద్యార్థులు బాధ్యతలు చేపట్టి పాలన, విద్యా వ్యవస్థలోని విధులపై అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎం. నాగిరెడ్డి, ఉపసర్పంచ్ వై.



నవీన్, పంచాయతీ కార్యదర్శి శ్రీలత, ప్రధానోపాధ్యాయుడు యు. సునీల్ కుమార్, ఉపాధ్యాయులు ఎం. సుధాకర్, శ్రావణి, ప్రవళిక, వార్డు సభ్యులు, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మౌనిక, ఆశా కార్యకర్త యాదలక్ష్మి, వీఓఏ రమ, పీఏసీఎస్ డైరెక్టర్ ఈరసరపు భిక్షపతి, స్వాతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తూ, ప్రజాస్వామ్య పాలనపై అవగాహన పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు వారి భవిష్యత్తుకు దోహదపడతాయని కార్యక్రమంలో పాల్గొన్నవారు పేర్కొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవ కార్యక్రమం

క్రైమ్ మిర్రర్, సంస్థాన్ నారాయణపురం:-బాలల దినోత్సవ సందర్భంగా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాల, మండల వికలాంగుల సమాఖ్య కార్యాలయంలో బాలల దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏపీడి కోట జంగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పిల్లలు చదువుతో పాటు ఆటలు, నాయకత్వం లక్షణాలు కూడా కలిగి ఉండాలి అన్నారు. మత్తు పదార్థాలకు, సెల్ ఫోన్కు దూరంగా ఉండాలని అన్నారు. మండల వికలాంగుల



సమాఖ్య కార్యాలయం లో వికలాంగుల పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ వికలాంగుల పిల్లలకు సానుభూతి కాకుండా పిల్లలో మారుపు కోసం సహాయం సహకారం అందించి వారి ఎదుగుదలకు సహకారం అందించాలానీ కోరినారు ఈ కార్యక్రమం లో ఎం ఈ ఓ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్,ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి, వార్డ్ సభ్యులు రఘు, సూరపలి వెంకటేశం, బాలకృష్ణ,ఏపీఎం శ్రీదేవి సీసీ లు సుర్వి విష్ణు, కృష్ణ, వెంకటయ్య, ఐలయ్య, షౌల, లీలావతి, శేషిరేక తదితరులు పాలుగోన్నారు.

రైతుల సహనాన్ని పరీక్షించొద్దు!

- వడ్ల కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలి.. ప్రతి గింజనూ మద్దతు ధరకే కొనాలి
- కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి చేతులు దులుపుకుంటే సరిపోదు.. ప్రభుత్వంపై బీజేపీ కిసాన్ మోర్చా ఆగ్రహం



క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో :- రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు మండిపడ్డారు. కొనుగోలు కేంద్రాలను హడావుడిగా ప్రారంభించి, క్షేత్రస్థాయిలో ధాన్యం సేకరణ చేపట్టకపోవడం రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే వడ్ల కొనుగోళ్లు ప్రారంభించి, రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. గుండాల మండల కేంద్రంలోని వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు యామగాని బాలయ్య నేతృత్వంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ గుండాల మండల ఇన్‌చార్జి గుజ్జ సోమనర్సయ్య, మండల అధ్యక్షుడు పింగళి విజయ భాస్కర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే హడావుడిగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినప్పటికీ, ఇప్పటివరకు ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించకపోవడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని విమర్శించారు. పంట చేతికొచ్చిన సమయంలో రైతులు ధాన్యాన్ని అమ్ముకునేందుకు రోజుల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొనడం బాధాకరమన్నారు. కొనుగోళ్లలో జాప్యం కారణంగా రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని, ప్రభుత్వం తక్షణమే స్పందించి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని తెలంగాణలోనూ అమలు చేయాలని కోరారు. రైతులకు భరోసా కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం రైతు బీమా పథకాన్ని అమలు చేయడంతో పాటు, రైతుబంధు నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు చేడ నాగన్న, మండల ఉపాధ్యక్షుడు బుక్క శేఖర్, ప్రధాన కార్యదర్శులు కప్పరి నాగిరెడ్డి, ఆవుల సాయితేజ, కార్యదర్శి సింగారం రాజు, మండల కోశాధికారి నర్సింగోజు పరమేశ్వరి, మహిళా మోర్చా అధ్యక్షురాలు సంగీత, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు జోగు మల్లేష్, శక్తి కేంద్రం ఇన్‌చార్జి ఎలిమినేటి ఎల్లయ్య, గుండాల గ్రామశాఖ అధ్యక్షుడు అవిరెండ్ల సతీష్, సిద్దయ్య, రామనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

హలో రజక..... ఛలో సిద్దిపేట...

- రజక వృత్తిదారులను కార్మికులుగా గుర్తించాలి: జిల్లా అధ్యక్షులు ఏదునూరి నరేష్
- జనగామ జిల్లా కమిటీని సిద్దిపేటలో జరిగే 4వ మహాసభకు ఆహ్వానించిన గోపి రజక
- కే.శే. సాంబరాజు రవి కుమారుడు, కుమార్తెలకు పుస్తకాల కొనుగోలుకు ఆర్థిక సహాయం చేసిన శ్రీశైలం



క్రైమ్ మిర్రర్ జనగామ:- టెక్నాలజీ యుగంలోనూ నేటికీ కులవృత్తినే నమ్ముకుని సేవలందిస్తూ, కష్టానికి తగిన ప్రతిఫలం లభించకపోయినా రోజుకు 12 గంటల పాటు శ్రమిస్తూ జీవనోపాధి పొందుతున్న ఏకైక కులం రజక కులం. రోజుకు 8 గంటలు పనిచేసే కంపెనీ ఉద్యోగులను, గౌడన్నలను, బీడీలు తయారు చేసే కార్మికులను కార్మికులుగా గుర్తిస్తున్నప్పుడు రజకులను మాత్రం ఎందుకు కార్మికులుగా గుర్తించడం లేదని గతంలో కార్మిక శాఖ మంత్రిగా పనిచేసిన చామకూర మల్లారెడ్డిని కలిసి వివరించి వినతిపత్రం అందజేసినట్లు తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర కమిటీ పేర్కొంది. కాబట్టి ప్రస్తుత ప్రభుత్వమైనా రజక వృత్తిదారులను కార్మికులుగా గుర్తించి న్యాయం చేయాలని జనగామ జిల్లా అధ్యక్షులు ఏదునూరి నరేష్ ప్రభుత్వాన్ని కోరారు. జనగామ జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర చెస్ట్ హాస్పిటల్ పైన, జిల్లా అధ్యక్షులు ఏదునూరి నరేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా ముఖ్య నాయకుల సమావేశానికి తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏదునూరి వీరన్న , రాష్ట్ర కళామండలి ప్రధాన కార్యదర్శి యామంకి యుగేంధర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఉల్లెంగుల వెంకటేశ్వర్లు,రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాజు దివ్య, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి కాసర్ల యాకలక్ష్మి ముఖ్య అతిథులుగా ,మరికుక్కుల వెంకటేష్ , తెలంగాణ రాజ్యాధికార పార్టీ జనగామ జిల్లా యూత్ అధ్యక్షులు యామంకి విజయ్ విశిష్ట అతిథిగా హాజరయ్యారు. జనగామ జిల్లా కమిటీని 4వ మహాసభకు ఆహ్వానించిన రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర 4వ మహాసభ డిసెంబర్ 13న సిద్దిపేటలో జరగనున్న నేపథ్యంలో, ఈ మహాసభకు జనగామ జిల్లా రజక కులస్తులు, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జనగామ జిల్లా కమిటీ సభ్యులు భారీ ఎత్తున తరలిరావాలని రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక పిలుపునిచ్చారు. రజకుల ఐక్యతను చాటుతూ, హక్కుల సాధన కోసం జరిగే పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, 4వ మహాసభను విజయవంతం చేయాలని రాష్ట్రంలోని రజక కుల బాంధవులను కోరారు. కే.శే. సాంబరాజు రవి కుమారుడు, కుమార్తెలకు పుస్తకాల కొనుగోలుకు ఆర్థిక సహాయం కే.శే. సాంబరాజు రవి చేసిన ఉద్యమ పోరాటాలను స్మరించుకుంటూ, ఆయన కుమారుడు, కుమార్తెల చదువుకు తోడ్పాటుగా ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ శ్రీశైలం (ఉపసర్పంచ్) బ్యాగులు, పుస్తకాల కొనుగోలు నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. ముఖ్య నాయకుల సమావేశానికి హాజరైన నాయకులు జిల్లా గౌరవ అధ్యక్షులు రాపర్తి యాకయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిపాక రాములు,జిల్లా యూత్ అధ్యక్షులు ఓరుగంటి రాజు, జిల్లా ప్రచార కార్యదర్శి కొన్నె ఉపేందర్,జిల్లా కార్యదర్శి ఉల్లెంగుల రాజు, పోరెళ్ళ శ్రీనివాస్

రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



-ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (ఆమనగల్లు): రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన వరి ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ, పీఏసీఎస్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నేనావత్ పత్య నాయక్, టీపీసీసీ సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు దళారుల బారిన పడకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రంలో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం ధాన్యంలో తేమ శాతం ఉండేలా చూసుకుని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో సీఈఓ పద్మాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ, సింగిల్ విండో డైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ సమావేశానికి శంకర్‌పల్లి కాంగ్రెస్ నాయకుల బైక్ ర్యాలీ

క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :హైదరాబాద్‌లోని జయభేరి గార్డెన్‌లో లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ గిగ్ వర్కర్లతో నిర్వహించే సమావేశానికి శంకర్‌పల్లి మున్సిపల్, మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు బైక్ ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో శంకర్‌పల్లి మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ జూలకంటి శ్వేతా పాండురంగారెడ్డి, శంకర్‌పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, పీఏసీఎస్ చైర్మన్ బొల్లారం వెంకట్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రమౌళి, మోకిలా పీఏసీఎస్ చైర్మన్ సత్యం, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ గోపాల్ రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ పార్శి బాలకృష్ణ పాల్గొన్నారు. వారితో పాటు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, శంకర్‌పల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లారం ప్రశాంత్ రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహిపాల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పీఏసీఎస్ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.





పర్వేద గ్రామంలో మద్యపాన నిషేధానికి కీలక నిర్ణయం!

మహిళల విజ్ఞప్తికి స్పందించిన సర్పంచ్ సురేందర్ గౌడ్

క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి : పర్వేద గ్రామంలో మద్యపానాన్ని నిషేధించాలని మహిళలు చేసిన విజ్ఞప్తికి పర్వేద గ్రామ సర్పంచ్, శంకర్‌పల్లి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు సురేందర్ గౌడ్ స్పందించారు.శనివారం పర్వేద గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామంలోని మహిళలందరూ సమావేశమై గ్రామంలో మద్యపానాన్ని పూర్తిగా నిషేధించాలని సర్పంచ్ సురేందర్ గౌడ్‌ను కోరారు. మహిళల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన సర్పంచ్, గ్రామంలో మద్యపాన నిషేధానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ నేపథ్యంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యుల ఆధ్వర్యంలో, శంకర్‌పల్లి సీఐ పృధ్వీర్ పర్యవేక్షణలో మద్యపాన నిషేధానికి సంబంధించి నిర్ణయం తీసుకొని తీర్మానం చేశారు. సర్పంచ్ సురేందర్ గౌడ్ మాట్లాడుతూ: గ్రామంలో ప్రశాంతమైన వాతావరణం నెలకొనాలంటే మద్యపానానికి దూరంగా ఉండాలి. మద్యపానం వల్ల కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. మహిళల అభ్యర్థన మేరకు గ్రామంలో మద్యపాన నిషేధం అమలుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం. గ్రామ ప్రజలందరూ ఈ నిర్ణయానికి సహకరించాలని కోరుతున్నాం. శంకర్‌పల్లి సీఐ రుద్విర్ కుమార్ మాట్లాడుతూ: గ్రామంలో మద్యపాన నిషేధానికి సంబంధించి గ్రామపంచాయతీ తీసుకున్న నిర్ణయానికి పోలీస్ శాఖ తరఫున సహకారం అందిస్తాం. చట్టవిరుద్ధంగా మద్యం విక్రయాలు జరిపితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం. గ్రామంలో శాంతిభద్రతలు కాపాడేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, సర్పంచ్, ఉప సర్పంచ్ సునీత వెంకట్‌రెడ్డి వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

లింగారావుపల్లిలో 20 కుటుంబాలకు పెన్షన్లతో ఆర్థిక భరోసా

కొత్తగా మంజూరైన చేయూత పెన్షన్ల ఉత్తర్వులు పంపిణీ చేసిన సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (తలకొండపల్లి):మండల పరిధిలోని లింగారావుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో 20 మందికి నూతనంగా చేయూత పెన్షన్లు మంజూరయ్యాయి. వీరిలో 14 మంది వితంతువులు, ఐదుగురు దివ్యాంగులు, ఒక ఒంటరి మహిళ ఉన్నారు. నూతనంగా పెన్షన్లు మంజూరైన లబ్ధిదారులకు గ్రామ సర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి పెన్షన్ మంజూరు ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యంగా వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు చేయూత పెన్షన్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, ఆర్థిక ఇబ్బందులను అధిగమించేందుకు ఈ పథకం భరోసా కల్పిస్తుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ పాల్గొన్నారు. నూతనంగా పెన్షన్లు మంజూరు కావడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.



చిన్నారులకు విద్యా సామగ్రి పంపిణీ

క్రైమ్ మిర్రర్,మంగపేట: మండలంలోని నీలాద్రిపేట సమీపంలో ఉన్న ప్రాజెక్ట్ నగర్‌లో నవంబర్ 14న బాలల దినోత్సవ సందర్భంగా వేడుకలను జ్వాలా చారిటబుల్ ట్రస్ట్,యూత్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అక్కడ నివసిస్తున్న 30 మంది చిన్నారులకు రూ, 5000 విలువైన స్కూల్ బ్యాగులు, విద్యా సామగ్రి, స్వీట్లు మరియు బిస్కెట్లను పంపిణీ చేశారు.జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి బండపల్లి రవి గౌడ్ తల్లిదండ్రులు మరియు అన్నయ్య కుమారుడు ఉదయ్ స్వర్గస్థులైన నేపథ్యంలో వారి పవిత్ర జ్ఞాపకార్థం ఈ సహాయ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.వేడుకలలో భాగంగా భారత తొలి ప్రధానమంత్రి స్వర్గీయ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నెహ్రూకి చిన్నారుల పట్ల ఉన్న ప్రేమాభిమానాలను నిర్వాహకులు స్మరించుకున్నారు.




విద్యకు చేయూతనివ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత

ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు బండపల్లి రవి గౌడ్,కోలగట్ల నరేష్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ తమ మధ్య లేని ఆత్మీయుల జ్ఞాపకార్థం పేద చిన్నారులకు విద్యా సామగ్రిని అందించడం ఎంతో సంతృప్తినిచ్చిందని అన్నారు. ప్రతి చిన్నారికి విద్య అందినప్పుడే సమాజం వేగంగా అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు.నేటి చిన్నారులే రేపటి సమాజానికి భవిష్యత్తు అని వారి చదువుకు చేయూతనివ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని బాలల దినోత్సవం రోజున పేద పిల్లలకు సహాయం అందించడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ తమకు తోచినంత సహాయం చేసి చిన్నారుల భవిష్యత్తుకు బాటలు వేయాలని, ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో మరికొందరికి స్ఫూర్తినివ్వాలని ఆకాంక్షించారు.

సేవలను కొనసాగిస్తాం

గ్రామీణ మరియు ఏజెన్సీ ప్రాంతాల్లోని నిరుపేద విద్యార్థులకు అవసరమైన పాఠశాల వస్తువులు అందజేయడం వల్ల వారి చదువుకు ఎంతో ప్రాథమిక ఊతం లభిస్తుందని ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ అన్నారు.ఇటువంటి స్వచ్ఛంద కార్యక్రమాలు పేద విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని నింపి క్రమం తప్పకుండా బడికి వెళ్లేలా ప్రోత్సహిస్తాయని సమాజంలో అవసరంలో ఉన్నవారికి, పేద విద్యార్థులకు మానవ సేవే మాధవ సేవ అనే ఆశయంతో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతూ ఇలాంటి సేవలను ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరంతరం కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్, కార్యదర్శులు గోలి నరేష్, నిమ్మల నరేష్, ప్రచార కార్యదర్శులు గగ్గూరి మహేష్, మొహమ్మద్ ఖాజా, కోశాధికారి ముప్పారపు రాజు, సోషల్ మీడియా ప్రతినిధులు తిప్పని శ్రావణ్, చిప్ప లోహిత్, గౌరవ సలహాదారులు చాద మల్లయ్య, లిక్కి రమేష్, గౌరవ సభ్యులు గోలి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘాల బలోపేతానికి రైతుల భాగస్వామ్యం కీలకం



అన్నదాతల ఆర్థిక అభివృద్ధికి సహకార సంఘాలు దోహదపడాలి

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి ఆమనగల్లు: రైతుల భాగస్వామ్యంతోనే సహకార సంఘాల అభివృద్ధి, బలోపేతం సాధ్యమవుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని ప్రాథమిక సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో శనివారం అఖిల భారత సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. పీఏసీఎస్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ, పీఏసీఎస్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లతో కలిసి వారోత్సవాలను ప్రారంభించారు. అంతకుముందు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సహకార సంఘాల అభివృద్ధిలో రైతులను భాగస్వాములను చేయాలని సూచించారు. సంఘాల బలోపేతానికి పాలకవర్గ సభ్యులతో పాటు సహకార శాఖ అధికారులు, బ్యాంకు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని అన్నారు. అన్నదాతల ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా సహకార సంఘాలు మరింత సమర్థవంతంగా పనిచేయాలని పేర్కొన్నారు. సహకార సంఘాల ద్వారా అందించే వివిధ రకాల రుణాలను రైతులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ నేనావత్ పత్య నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్లు కాలే మల్లయ్య, ఆనంద్ కుమార్, కిషన్ నాయక్, గౌని లక్ష్మమ్మ, పెంటమ్మ, బాల్ రెడ్డి, భగవన్ రెడ్డి, రాజు, సీతారాం, నిట్ట నారాయణ, ఒగ్గు వెంకటమ్మ, సీఈఓ పద్మాకర్ రెడ్డి, సిబ్బంది గోరేటి దేవేందర్, మహేష్, ఆనందు, సురేష్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు వ్యాపారాల ద్వారా ఆర్థికంగా ఎదగాలి



క్రైమ్ మిర్రర్,మంగపేట: మహిళలు సూక్ష్మ, లఘు వ్యాపారాలు స్థాపించుకుని ఆర్థికంగా ఎదగాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు,జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి పిలుపునిచ్చారు.మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో శనివారం స్థానిక ప్రజలతో కలిసి నూతనంగా ఏర్పాటు చేసిన "సడాలు కిరాణం అండ్ మర్చంట్" వ్యాపార సముదాయాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాసిరెడ్డి సాంబశివరెడ్డి మాట్లాడుతూ మారుమూల గ్రామాలలోని పేద మహిళల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.మంత్రి ధనసరి సీతక్క నాయకత్వంలో పేద మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి వారిని కోటీశ్వరులను చేసే విధంగా అహర్నిశలు కృషి చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

ఆర్థిక స్వావలంబనకు పథకాలు

రాబోయే రెండు సంవత్సరాలలో గ్రామాల్లోని మహిళలను ఆర్థిక స్వావలంబన దిశగా నడిపించేందుకు ప్రజా ప్రభుత్వం అనేక రకాల రాయితీ పథకాలను, బ్యాంకు రుణాలను మంజూరు చేస్తుందని సాంబశివరెడ్డి వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు సొంతంగా వ్యాపారాలు ప్రారంభించడం వల్ల వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు వ్యాపారాలు ప్రారంభించడం ద్వారా స్వయం ఉపాధి పొందడంతో పాటు నలుగురికి ఉపాధి కల్పించే అవకాశాలు ఉంటాయని ప్రభుత్వం అందించే రాయితీలు, ప్రభుత్వ బ్యాంకుల ద్వారా లభించే రుణాలు మహిళలకు కొత్త వ్యాపారాలు స్థాపించడానికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.గ్రామీణ ప్రాంత మహిళలు ప్రభుత్వం అందించే రాయితీలు, బ్యాంకు రుణాల అవకాశాలను సద్వినియోగం చేసుకుని సొంత వ్యాపారాల ద్వారా ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కటుకూరి శేషయ్య, సడాలు కిరాణం అండ్ మర్చంట్ వ్యాపార యజమాని పురిటి నాగసడాలు,అవిడి మంగవేణి, స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం

ఆకలితో ఎవరూ ఉండకూడదే లక్ష్యం....



క్రైమ్ మిర్రర్ చందానగర్ : చందానగర్ హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. గంగారంలోని హోప్ ఫౌండేషన్ కార్యాలయంలో ఉదయం నుంచే ఈ మహా అన్నదాన కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో నిరుపేదలు, వృద్ధులు, వితంతువులు, భవన నిర్మాణ కార్మికులు, ఆటో డ్రైవర్లు, కూలీలు, బాలల దినోత్సవం సందర్భంగా చిన్నపిల్లలకు మాక్స్ఫర్ స్వీట్ ప్యాకెట్లు లు హోప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ అందజేశారు. ప్రజలకు కడుపునిండా, ప్రేమతో అన్నప్రసాదం వడ్డించారు. వేడి వేడి అన్నం, పప్పు, కూరలు, పులిహోర, పెరుగన్నంతో పాటు మంచినీటిని కూడా అందించారు. భోజనం చేసిన వారందరూ ఫౌండేషన్ సభ్యులను మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ మాట్లాడుతూ... ఆకలితో ఎవరూ ఉండకూడదు, ఆకలి అన్నది ఎవరికీ ఉండకూడదనే సంకల్పంతోనే ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. హోప్ ఫౌండేషన్ అంటేనే ఆశ అని, ఆ ఆశను ప్రతి పేదవాడిలో నింపడమే తమ బాధ్యత అని కొండా విజయ్ కుమార్ అన్నారు. ప్రతి వారం క్రమం తప్పకుండా జరిగే ఈ అన్నదానానికి పెద్ద ఎత్తున ముందుకు వచ్చి సహకరిస్తున్నారని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, యువజన సంఘం, మహిళా సంఘాల సభ్యులు, హోప్ ఫౌండేషన్ సభ్యులు, వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నదాన వితరణలో పాలుపంచుకున్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ఫౌండేషన్ తరపున ధన్యవాదాలు తెలిపారు.

అమనగల్లు కస్తూర్బా పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (అమనగల్లు): బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని అమనగల్లు పట్టణ కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు వివిధ ప్రభుత్వ శాఖల అధికారుల పాత్రలను పోషిస్తూ తమ నాయకత్వ ప్రతిభను, పాలనా నైపుణ్యాలను చాటుకున్నారు. స్పెషల్ ఆఫీసర్‌గా అంజలి, జిల్లా విద్యాశాఖ అధికారిగా నైనిక, కలెక్టర్‌గా భూమి వ్యవహరించి ఆయా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. అధికారుల స్థానాల్లో నిలిచి పాలనా విధానాలు, విధుల నిర్వహణ, బాధ్యతలపై అవగాహన పెంపొందించుకున్నారు. కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా ప్రభుత్వ పాలనలో అధికారుల పాత్ర, ప్రజలకు అందించే సేవల గురించి ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినులకు లభించింది. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ పద్మజ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

శంకర్‌పల్లి సహకార సంఘంలో ఘనంగా సహకార వారోత్సవాలు



క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి: సహకార వారోత్సవాల సందర్భంగా శంకర్‌పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ బొల్లారం వెంకట్ రెడ్డి సహకార సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బొల్లారం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. సహకార సంఘాల ఆశయాలు, లక్ష్యాలు, స్ఫూర్తిని ప్రజలకు తెలియజేయడంతో పాటు సహకార ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడం, సహకార రంగంలో ఐకమత్యం, పరస్పర సహకారం, సమష్టి అభివృద్ధి వంటి విలువలను చాటిచెప్పడం కోసం సహకార వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వారోత్సవాల్లో భాగంగా సహకార సంఘం జెండాను ఆవిష్కరించడం ద్వారా సహకార స్ఫూర్తిని చాటుతున్నామని పేర్కొన్నారు. రైతుల ఆర్థిక అభివృద్ధికి, వ్యవసాయ రంగం పురోగతికి సహకార సంఘాలు ఎంతో దోహదపడుతున్నాయని, రైతులకు మెరుగైన సేవలు అందిస్తూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. సహకార వ్యవస్థ బలోపేతానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్లు, కార్యదర్శి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా పాపిశెట్టి రాము

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (అమనగల్లు): ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ప్రముఖ సంఘసేవకులు, ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు పాపిశెట్టి రాము అన్నారు. ఆమనగల్లు మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన గంగాపురం సంజీవ, ఆమనగల్లు మున్సిపాలిటీకి చెందిన కొట్ర ఆనంద్ శనివారం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆయన ఆయా కుటుంబాలను పరామర్శించారు. మృతుల పార్థివదేహాలపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారికి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా పాపిశెట్టి రాము మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం మానవతా ధర్మమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామన్న మిత్రమండలి సభ్యులు శ్రీను నాయక్, పూసల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.





లార్డ్స్ హైస్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

బాలాపూర్ క్రైమ్ మిర్రర్: జిల్లెలగూడలోని లార్డ్స్ హైస్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం విద్యార్థుల ఉత్సాహం, ఆనందోత్సాహాలతో సందడిగా మారింది. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రాథమిక తరగతుల విద్యార్థుల కోసం ప్రత్యేకంగా క్రీడలు, ఆటల పోటీలు నిర్వహించడంతో పాటు చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేలా అందమైన సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. విద్యార్థులు వివిధ ఆటలు, సాంస్కృతిక ప్రదర్శనల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సిద్ధాల బీరప్ప మాట్లాడుతూ బాలలే దేశ భవిష్యత్తు అని, వారిలో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. వైస్ చైర్మన్ బెర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా రాణించాలని ఆకాంక్షించారు. డైరెక్టర్ సిద్ధాల శ్రీలత మాట్లాడుతూ ప్రతి చిన్నారిలోనూ ప్రత్యేకమైన ప్రతిభ దాగి ఉంటుందని, దానిని గుర్తించి ప్రోత్సహించడమే పాఠశాల లక్ష్యమని పేర్కొన్నారు. అకాడమిక్ డీన్ బబ్బూరి సతీష్ మాట్లాడుతూ బాల్యం జీవితంలో అత్యంత విలువైన దశ అని, విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల, మంచి విలువలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.ఎల్. మారియన్, ఎం.ఎస్సీ., బి.ఎడ్. మాట్లాడుతూ బాలల దినోత్సవం పిల్లల ఆనందానికి, వారి హక్కులకు, భవిష్యత్తు ఆశయాలకు ప్రతీక అని తెలిపారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి లార్డ్స్ హైస్కూల్ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో 8వ ఉచిత మెగా మెడికల్ క్యాంప్ విజయవంతం.

క్రైమ్ మిర్రర్ మియాపూర్: ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నివ్రితి హోమ్స్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన 8వ ఉచిత మెగా మెడికల్ క్యాంప్‌లో 300 మందికి పైగా ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు. మమతా హాస్పిటల్ సహకారంతో ఆరోగ్య పరీక్షలు, వైద్యుల సలహాలు, మందులు, ఉచిత రవాణా సౌకర్యం కల్పించారు.ఈ సందర్భంగా ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యమే ప్రధాన ప్రాధాన్యమని, సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.



విద్యార్థుల్లోని సృజనాత్మకత సాంస్కృతిక కార్యక్రమాలతో వెలుగులోకి వస్తాయి

గాంధీజీ లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



క్రైమ్ మిర్రర్, నాంపల్లి: నాంపల్లి మండల కేంద్రంలోని స్థానిక గాంధీజీ విద్యాసంస్థల్లో భారత తొలి ప్రధానమంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో నెహ్రూ చిత్రపటానికి ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్ కర్నాటి నాగరాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. విద్యార్థులు వివిధ రకాల వేషధారణలతో అలరించారు. చిన్నారులు రంగురంగుల దుస్తులు ధరించి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు, వివిధ వినోద కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ఉత్సాహం, వారి ప్రతిభతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పిల్లలంటే జవహర్‌లాల్ నెహ్రూకు ఎంతో ప్రేమాభిమానాలు ఉండేవని, అందుకే ఆయన జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, విద్యార్థులు చిన్ననాటి నుంచే క్రమశిక్షణ, పట్టుదల, సేవాభావం అలవర్చుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడంతో పాటు వారిలో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఇలాంటి వేడుకలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థుల ప్రదర్శనలను అభినందించి, బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొనడంతో వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సరికొండ వెంకన్న, పాఠశాల ప్రిన్సిపల్స్ మద్ది వెంకటేశ్వర్లు, చిలుకూరి రామేశ్వరి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అర్ధరాత్రి అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం...

బీజేవైఎం..



క్రైమ్ మిర్రర్ మియాపూర్ : భారత్ సమ్మిట్ పేరుతో తెలంగాణకు రాహుల్ గాంధీ విచ్చేస్తున్న నేపథ్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న బీజేవైఎం నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేవైఎం నాయకులు పేర్కొన్నారు. నవంబర్ 14న ఉదయం 10:30 గంటలకు హైటెక్స్ సిటీ వద్ద నిర్వహించిన ధర్నాలో పాల్గొన్న నాయకులను అరెస్టు చేయడంతో పాటు, అదే రోజు అర్ధరాత్రి 12:30 గంటల సమయంలో కూడా నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేయడం బాధాకరమన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి ఉందని, శాంతియుతంగా అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్న వారిని అర్ధరాత్రి అరెస్టు చేయడం సరికాదన్నారు. పోలీసులు చట్ట ప్రకారం విధులు నిర్వహిస్తున్నారా లేక కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయని, పోలీసు వ్యవస్థ రాజకీయ ఒత్తిళ్లకు అతీతంగా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు.ప్రజాస్వామ్య హక్కులను గౌరవిస్తూ, నిరసన తెలిపే హక్కును కాపాడాలని పోలీసు అధికారులను కోరారు. ప్రజాస్వామ్య హక్కుల కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

వెల్జాల్ గ్రామానికి 52 మందికి నూతన పింఛన్లు మంజూరు

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాల అందజేత



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (తలకొండపల్లి): రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించే దిశగా వెల్జాల్ గ్రామానికి చెందిన 52 మందికి నూతన పింఛన్లు మంజూరయ్యాయి. స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో గ్రామానికి చెందిన అర్హులకు ఆసరా, గీత కార్మిక, ఒంటరి మహిళల విభాగాల్లో పింఛన్లు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా శనివారం ఆమనగల్లు పట్టణంలోని లక్ష్మీ గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చేతుల మీదుగా 52 మంది లబ్ధిదారులకు పింఛన్ల మంజూరు పత్రాలను అందజేశారు. తమకు పింఛన్లు మంజూరు కావడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సామాజిక భద్రతా పింఛన్లు వృద్ధులు, గీత కార్మికులు, ఒంటరి మహిళలకు ఆర్థికంగా ఎంతో తోడ్పాటునందిస్తాయని, అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని స్థానిక నాయకులు పేర్కొన్నారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. వెల్జాల్ గ్రామానికి ఒకేసారి 52 మందికి పింఛన్లు మంజూరు కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. పింఛన్ల మంజూరుకు సహకరించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి, ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మలేకేడి అంబాజీ, మాజీ ఉపసర్పంచులు బి. నర్సింలు, అజీజ్, నాయకులు ఎండి ఆరిఫ్, వానరాసి వెంకటేష్, ఎస్. విజయ్ కుమార్, వద్దె రాజు, టి. కృష్ణయ్య గౌడ్, పులిజాల విష్ణు, పెంటయ్య గౌడ్, శంకరయ్య గౌడ్, గ్రామ మహిళలు, పింఛన్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

పడకల్ గ్రామానికి 29 మందికి నూతన పింఛన్లు మంజూరు

అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం: సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (తలకొండపల్లి): కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించడంలో భాగంగా రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామానికి చెందిన 29 మందికి నూతన పింఛన్లు మంజూరయ్యాయి. స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో గ్రామానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు ఆసరా, గీత కార్మిక, ఒంటరి మహిళల పింఛన్లు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా ఆమనగల్లు పట్టణంలోని లక్ష్మీ గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు పింఛన్ల మంజూరు పత్రాలను అందజేశారు. దీంతో పడకల్ గ్రామానికి చెందిన 29 కుటుంబాలకు ఆర్థిక భరోసా లభించనుంది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలోని అర్హులైన పేదలు, వృద్ధులు, గీత కార్మికులు, ఒంటరి మహిళలకు పింఛన్లు మంజూరు కావడం సంతోషకరమన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తామని తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలు, సమస్యలను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. పింఛన్లు మంజూరు కావడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, పింఛన్ల మంజూరుకు సహకరించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి, గ్రామ సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి, గ్రామ మహిళలు, నూతన పింఛన్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

బాలల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలి

నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు

సర్పంచ్ రాయికంటి బిక్షపతి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్): నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు అని, చిన్నారులకు నాణ్యమైన విద్య, మెరుగైన సంరక్షణ అందించడంతో పాటు వారి హక్కులను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని కడ్తాల్ సర్పంచ్ రాయికంటి బిక్షపతి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన బాలల గ్రామసభ సమావేశంలో వారు మాట్లాడుతూ.. పిల్లలంటే ఎంతో ప్రేమాభిమానాలు చూపిన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు. బాలలే దేశానికి భవిష్యత్తు సంపద అని, వారికి నాణ్యమైన విద్య అందించి సమాజంలో ఉన్నత స్థానాలకు ఎదిగేలా ప్రోత్సహించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజంపై ఉందన్నారు. చిన్నారుల ప్రతిభను గుర్తించి వారిలో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందించేలా ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకోవడంతో పాటు తల్లిదండ్రులు, గురువుల పట్ల గౌరవభావం కలిగి ఉండాలని తెలిపారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ పాల్గొని తమలోని ప్రతిభను వెలికితీయాలని సూచించారు. బాలల హక్కులను కాపాడుతూ, వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా మండలంలోని పలు పాఠశాలల్లో కూడా బాలల దినోత్సవ వేడుకలను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాదగిరి రెడ్డి, వార్డు సభ్యుడు భానుకిరణ్, నాయకులు ఛందోజి, సత్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మధుమేహం రాకుండా ముందే జాగ్రత్త పడాలి!

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మధుమేహంపై అవగాహన

జీవనశైలి మార్పులతో వ్యాధికి అడ్డుకట్ట: వైద్యాధికారులు



మంచిర్యాల, నవంబర్ 14 (క్రైమ్ మిర్రర్): జీవనశైలిలో మార్పులు, సమతుల ఆహారంతో మధుమేహాన్ని నివారించవచ్చని వైద్యాధికారులు తెలిపారు. ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా మంచిర్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు, ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ ఆదేశాల మేరకు జరిగిన కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్ పాల్గొని అవగాహన కల్పించారు.రక్తంలో చక్కెర స్థాయిలు అధికం కావడమే మధుమేహమని అధికారులు వివరించారు. విపరీతమైన అలసట, తరచూ దాహం వేయడం, అధిక మూత్ర విసర్జన, ఆకలి ఎక్కువగా వేయడం, కారణం లేకుండా బరువు తగ్గడం, కళ్లు మసకబారడం, గాయాలు నెమ్మదిగా మానడం దీని లక్షణాలని తెలిపారు. 40 ఏళ్లు పైబడినవారు, అధిక బరువు ఉన్నవారు, కుటుంబంలో మధుమేహ చరిత్ర కలిగినవారు, గర్భిణీలు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అసంక్రమిత వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా 30 ఏళ్లు దాటిన వారందరికీ ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉపకేంద్రాల్లో ఉచిత పరీక్షలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.మధుమేహం తొలుత ప్రీ-డయాబెటిస్ దశలో ఉండి క్రమంగా వ్యాధిగా మారుతుందని తెలిపారు. ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు నడక, వ్యాయామం చేయాలని, మిఠాయిలు, మద్యం, ధూమపానానికి దూరంగా ఉండాలని సూచించారు. ఉపవాస సమయంలో, భోజనం చేసిన రెండు గంటల తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలను పరీక్షించుకోవాలని తెలిపారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, వైద్య సిబ్బంది గ్రామాలను సందర్శించినప్పుడు మధుమేహంపై అవగాహన కార్యక్రమాలు కొనసాగిస్తారని పేర్కొన్నారు.

బాలల దినోత్సవ వేడుకలలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి



బాలాపూర్ (క్రైమ్ మిర్రర్): భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి మరియు బాలల దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ పరిధి బాలాపూర్‌లో శనివారం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బాలాపూర్ చౌరస్తాలోని నెహ్రూ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన నివాళి కార్యక్రమంలో ఆమె పాల్గొని, నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. దేశ నిర్మాణంలో నెహ్రూ చేసిన సేవలను ఈ సందర్భంగా ఆమె స్మరించుకున్నారు. అనంతరం రంగనాయకుల కాలనీలో ఉన్న టాటాస్ ప్రోగ్రెసివ్ స్కూల్ లో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలకు ఆమె హాజరయ్యారు. పాఠశాల విద్యార్థులతో కలిసి ఉత్సాహంగా కేక్ కట్ చేసి నెహ్రూ జయంతి వేడుకలను జరిపారు. ఈ సందర్భంగా చిన్నారులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి దేశ భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు మరియు చిన్నారులు పాల్గొన్నారు.

కొండాపూర్ డివిజన్‌లో రూ.3.06 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన.

క్రైమ్. మిర్రర్ కొండాపూర్: కొండాపూర్ డివిజన్ అభివృద్ధికి మరో ముందడుగు పడింది. పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ, కొండాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో మొత్తం రూ. 3 కోట్ల 6 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన చేసిన పనులు: ప్రేమ్ నగర్ బీ బ్లాక్: రూ. 2 కోట్లతో ఓపెన్ డ్రైన్ బాక్స్ నిర్మాణం మార్తాండ్ నగర్ కాలనీ: రూ. 46 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం,గోల్డెన్ తులిప్ కాలనీ:లి రూ. 35 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం మాధవ హిల్స్ కాలనీ ఫేజ్-1:లి రూ. 25 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం ఈ పనులు పూర్తయితే ఆయా కాలనీల్లో డ్రైనేజీ సమస్యలకు పరిష్కారం లభించడంతో పాటు మెరుగైన రహదారి సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎన్. రూపారెడ్డి, శ్రీనివాస్ చౌదరి, రాజేష్ యాదవ్ తదితరులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

